క్లుప్తంగా

పంచాయతీ కార్యదర్శికి సన్మానం



సన్మానిస్తున్న నవీన్‌రావు, తదితరులు

గంగాధర: మండలంలోని కురిక్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి బదిలీపై వెళ్తున్న నాగెల్లి జ్యోతికి శనివారం తాజామాజీ సర్పంచ్ మేచినేని నవీన్‌రావు, మాజీ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యదర్శితో పాటు పంచాయతీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏఈ గుగ్గిళ్ల రమేశ్‌ను ఘనంగా సన్మానించారు.మాజీ ఎంపీటీసీ నందయ్య, కారోబార్ కమలాకర్, దామోదర్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

శివశంకర్ జయంతి



నివాళి అర్పిస్తున్న నాయకులు

గంగాధర: గంగాధర మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం మాజీ కేంద్ర మంత్రి, గవర్నర్ జస్టిస్ పుంజాల శివశంకర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మధురానగర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు మడ్లపల్లి శ్రీనివాస్, వైద భూపతి, వేముల భాస్కర్, వేముల అంజి, రాసూరి మల్లేశం, వేముల రవీందర్, సామంతుల శ్రీనివాస్, వాసాల గంగాధర్, గంట కిషన్, జంగిలి మహేందర్, పెంచాల చందు, గంగయ్య, రాజకుమార్ పాల్గొన్నారు.

నియామకం

రామడుగు: మండల కేంద్రానికి చెందిన వడ్లూరి రాజేంద్రాచారి బీజేపీ రామడుగు మండల ఓబీసీ మెర్చా ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. ఈమేరకు శనివారం మండల అధ్యక్షుడు బొమ్మకంటి భాస్కరాచారి ఉత్తర్వులు జారీ చేశారు.

పాడిరైతుల పిల్లలకు స్కాలర్‌షిప్



స్కాలర్‌షిప్ అందిస్తున్న మేనేజర్ అంజిరెడ్డి

శంకరపట్నం: మండలంలోని అంబాల్‌పూర్ గ్రామంలో పాడిరైతుల పిల్లలకు శనివారం కరీంనగర్ డెయిరీ మేనేజర్ అంజిరెడ్డి స్కాలర్‌షిప్ డబ్బులు అందించారు. చదువుకునే పాడిరైతుల పిల్లలను ప్రోత్సహించేందుకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డెయిరీ గ్రామ చైర్మన్ మడ్డి రవి, సంపత్, సూపర్‌వైజర్ రమేశ్ , రైతులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి: పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన లారీ డ్రైవర్ మురుకుంట్ల రమేశ్ అప్పుల బాధతో మృతి చెందాడు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం రూ.ఐదువేలు అందించగా కాంగ్రెస్ చొప్పదండి మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ మృతుడి కుటుంబ సభ్యులకు నగదు ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్, గుర్రం రమేశ్‌గౌడ్, నిజానపురం చందు, మావురం రాములు, కడారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రామడుగులో రక్షాబంధన్ వేడుకలు



రాఖీలు కడుతున్న ధర్మజాగరణ నాయకులు

రామడుగు: మండల కేంద్రంలో శనివారం ధర్మజాగరణ సమన్వయ సమితి ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ నిర్వహించారు. సేవా బస్తీ కార్యక్రమంలో భాగంగా మహిళలకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమనాతిని శారదాదేవి, పంజాల వెంకటరమాదేవి, పద్మ, గంటి రేఖ, రేవతి, వేముల శారద, నీరజ, గంగాధర ధర్మజాగరణఖండ ప్రముఖ్ పాకాల రాములుగౌడ్, మాడిశెట్టి గంగాధర్ పలువురు పాల్గొన్నారు.



గన్నేరువరంలోని పల్లె దవాఖానా

- పల్లె దవాఖానాల్లో ప్రజలకు అందని వైద్యం
- ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

డాక్టర్లు, సిబ్బంది కొరత

గన్నేరువరం: మండలంలో పల్లె దవాఖానాల నిర్వహణ గాలికి వదిలేసినట్లు ఉంది. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం లేకపోగా ఉన్న పల్లె దవాఖానా(ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం)లో సరిపడా సిబ్బంది లేరు. ప్రజల ఆరోగ్యసంరక్షణకు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న పాలకులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెలువడుతున్నాయి. దీంతో పేదలకు ప్రభుత్వం వైద్యం అందని ద్రాక్షగా మిగులుతోంది. ఇక చేసేదిలేక ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. మండలానికి ప్రభుత్వ ప్రధాన ఆరోగ్య ఆసుపత్రి మంజూరైన స్థల నిర్ధారణ కాలేదు.

మొదటి ఏఎన్ఎం పోస్టులు ఖాళీ

అధికారుల లెక్కల ప్రకారం మండలంలో ప్రస్తుతం 25 వేల జనాభా ఉంటుంది. ఐదువేల మందికి ఒక పల్లె దవాఖానా చొప్పున ఐదు ఆరోగ్య ఉపకేంద్రాలు ఉండాలి. కానీ కేవలం నాలుగు మాత్రమే ఉన్నాయి. వీటిల్లో మొదటి ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే సెకండ్ ఏఎన్ఎంలు ఇద్దరు పూర్తి స్థాయిలో, ఇద్దరు డిప్యుటేషన్‌పై అందుబాటులో ఉండగా ఒక్కొక్కరికి మూడు, నాలుగు గ్రామాల బాధ్యత కేటాయించడంతోతో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందడం లేదు. అవుట్ సోర్సింగ్‌లో ముగ్గురు డాక్టర్లు జంగపల్లి, గన్నేరువరం, ఖాసీంపేట పల్లె దవాఖానాల్లో విధులు నిర్వహిస్తున్నారు. గునుకులకొండాపూర్ పల్లె దవాఖానలో మొదటి ఏఎన్ఎం రాధ ప్రమోషన్‌పై వెళ్లగా ఇటీవల సెకండ్ ఏఎన్ఎం సుజాత అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో డాక్టరుతో పాటు తిమ్మాపూర్ మండలం వచ్చునూర్ గ్రామానికి చెందిన సెకండ్ ఏఎంఎన్ వినోదకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించా. ఖాసీంపేట పల్లె దవాఖానాలో మొదటి ఏఎన్ఎం అనిత ఇటీవల ప్రమోషన్‌పై వెళ్లగా సెకండ్ ఏఎన్ఎం భూలక్ష్మీ విధులు నిర్వహిస్తోంది. జంగపల్లి పల్లె దవాఖాన మొదటి ఏఎన్ఎం సుజాత మూడేళ్ల క్రితం బదిలీపై వెళ్లగా రెండో ఏఎన్ఎం మంజుల ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. గన్నేరువరం పల్లె దవాఖాన మొదటి ఏఎన్ఎం రాధ ఇటీవల బదిలీపై వెళ్లగా రెండో ఏఎన్ఎం ఎల్లవ్వ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవల మృతి చెందింది. తిమ్మాపూర్ మండలం వచ్చునూర్ పల్లె దవా ఖానాల్లో సెకండ్ ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న రజితకు తాత్కాలిక బాధ్యతలను అప్పగించారు.

ఇన్‌చార్జీలతో ఇక్కట్లు

మండలంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో మండల ఇన్‌చార్జి బాధ్యతలను తిమ్మాపూర్ మండలంలోని ఆరోగ్యకేంద్రానికి అప్పగించారు. అక్కడి వెళ్లాన్నా 30 కిలోమీటర్ల ప్రయాణం చేయాలి. నేరుగా జిల్లా ప్రధాన ఆసుపత్రికి వెళ్లాలంటే సుమారు 40 కిలోమీటర్ల దూరం. అసలే వర్షాకాలం కలుషిత నీరు, దోమల వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. నాలుగు పల్లె దవాఖానల్లో దగ్గు, జ్వరానికి మాత్రమే మందులు ఇస్తున్నారు. రోగులు, గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు చేయాలంటే అందుకు సంబంధించిన పరికరాలు లేకపోవడంతో తిమ్మాపూర్, కరీంనగర్ ప్రధాన ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. ప్రధాన ఆరోగ్య కేంద్రం లేక జ్వరాలు, వాంతులు, విరేచనాలు, పాము, తేలు, కోతులు దాడులు చేస్తే అత్యవసర చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. చిన్న గాయాలు, జ్వరం వస్తే గ్రామాల్లోని ఆర్ఎంపీల వద్దకు వెళ్తున్నారు. రెక్కాడితేగానీ డొక్కనిండని కుటుంబాలకు రోగం వస్తే కూలి పనులు చేసి ఎంతో కొంత సంపాదించిన డబ్బులు ప్రైవేటు ఆసుపత్రులు, ఆర్ఎంపీలకు దారపోయాల్సి వస్తుందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్లిష్ట సమయంలో టెస్టుల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిందే.

ప్రభుత్వం స్పందించాలి



ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందడం కష్టంగా ఉంది. పల్లె దవాఖానల్లో పూర్తి స్థాయి డాక్టర్లు, సిబ్బంది లేరు. హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంల బదిలీ తర్వాత వారి స్థానంలో కొత్త వారిని నియమించడం మరిచారు. రోగాల బారిన పడితే ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు కల్పించడంతో పాటు డాక్టర్లు, వైద్య సిబ్బందిని నియమించాలి.

– చొక్కాల శ్రీశైలం, గునుకుల కొండాపూర్

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి–కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్–కాజీపేట్–సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్–భద్రాచలం రోడ్ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ హాజరాయ్ నిజామొద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)– ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్–కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యాశవంతపూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనరగ్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్–బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్ టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)– శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్(మంగళ, శుక్రవారాలు)– లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–నిజామొద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్–బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యాశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు



తాగునీటి పైప్‌లైన్ లీకేజీ

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో మంచినీటి పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథాగాపోతోంది. నీరు కలుషితం కాకుండా పైపులైన్‌కు లీకేజీకి మరమ్మతులు చేయాలని, నీరు వృథాకాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి.. మా ఫోన్ నంబర్ : 98484 08781

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

స్వాతంత్య్ర సమరయోధులను స్మరించుకోవాలి



శంకరపట్నం: కొత్తగట్టులో గాంధీ విగ్రహాన్ని శుద్ధిచేసి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు



జమ్మికుంట: సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు

జమ్మికుంట: స్వాతంత్య్రం కోసం జీవితాలను త్యాగం చేసిన సమరయోధులను స్మరించుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా పట్టణంలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఎందరో త్యాగధనుల కృషి ఫలితంగా స్వాతంత్య్రం సిద్ధించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, మాడ గౌతంరెడ్డి, జీడి మల్లేశ్, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, కొరె రవీందర్, పల్లపు రవి, దొంతుల రాజ్‌కుమార్, ఠాగూర్‌రాజేశ్, కై లాశ్‌కోటి గణేశ్, అప్పం మధు, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, తూడి రవిచంద్రరెడ్డి, అశోక్, సమ్మయ్య, రాజు, ఠాగూర్ రాకేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం గాంధీ విగ్రహాన్ని బీజేపీ నాయకులు శుద్ధిచేసి పూలమాలలు వేశారు. ఈకార్యక్రమంలో కోమల ఆంజనేయులు, వెంకట్ రెడి, సమ్మిరెడ్డి, నరేందర్, శ్రీనివాస్, ఇంద్రసేనా రెడ్డి, రాజు, కొంరయ్య, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలపై ప్రచారం చేయాలి

రామడుగు: ప్రతీ ఇంటా పోస్టల్ స్కీమ్ ఉండేలా ఉద్యోగులు విస్తృత ప్రచారం చేయాలని కరీంనగర్ నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ సూచించారు. మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం పోస్టల్ పథకాలు, సేవలపై డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. పోస్టల్ శాఖ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పోస్టల్ ఖాతాబుక్స్ అందజేశారు. కార్యక్రమంలో పోస్టల్ ఎంవోలు దాది మల్లేశం, మర్రి శేఖర్, దేశరాజ్‌పల్లి బ్రాంచ్ పోస్టుమాస్టర్ జానంపేట మారుతి, పోస్టు మాస్టర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



ఖాతాదారులకు పాసుబుక్కులు అందజేస్తున్న పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, తదితరులు

కట్నం వేధింపుల కేసు

జమ్మికుంట: అదనపు కట్నం తీసుకురావాలని వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురిపై కోర్టు ద్వారా ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ రవంగంటి రవి తెలిపారు. మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన సుమలతను నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరి మండలం పోలెపల్లి గ్రామానికి చెందిన పానుగంటి శ్రీరాములుతో 2017లో పెళ్లి చేశారు. పెళ్లి సమయంలో కట్నకానుకలు అందజేశారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రెండేళ్లుగా భర్త శ్రీరాములు, అత్త కృష్ణమ్మ, ఆడపడుచు అలివేలు, కుటుంబ సభ్యులు వెంకటయ్య, పరమేశ్వర్ అదనపు కట్నం తీసుకురావాలి మానసిక, శారీరకంగా వేధిస్తున్నారని సుమలత కోర్టు ద్వారా ఫిర్యాదు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ తెలిపారు.

ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీ

గంగాధర: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడారు. మందకృష్ణ మాదిగ ముప్పై ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని, ప్రధాని నరేంద్రమోదీ మద్దతుతో వర్గీకరణ సాధ్యమైందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నాయకులు వినయ్‌సాగర్,రవి, చిలుముల రాజయ్య, ద్యావ సంజీవ్, లింగాల లింగయ్య, అఖిల్, గుడిసె తిరుపతి, దుర్గయ్య, బెజ్జంకి అనిల్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మత్తుకు బానిసకావొద్దు

శంకరపట్నం: మండలంలోని చింతలపల్లి గ్రామంలో శనివారం ఎస్సై రవి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని సూచించారు. ప్రజలు బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఆధార్, పాన్‌కార్డు వివరాలు ఇతరులకు చెప్పొద్దన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేశామని సీఐ వరగంటి రవి తెలిపారు. మండలంలోని గంద్రపల్లి గ్రామానికి చెందిన లింగంపెల్లి పాపారావు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టణంలోని దుర్గాకాలనీ వద్ద పట్టుకున్నామన్నారు.

ఆటో బ్యాటరీ చోరీకి యత్నం

పట్టుకొని పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

శంకరపట్నం: మండలంలోని ముత్తారం గ్రామంలో శనివారం రాత్రి ఆటో బ్యాటరీ దొంగిలించేందుకు యత్నించిన వ్యక్తిని గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. గ్రామానికి చెందిన గట్టు రాజేశ్ రాత్రి ఇంటి ముందు ఆటోను నిలిపాడు. ఓ వ్యక్తి ఆటో బ్యాటరీని విప్పుతుండగా రాజేశ్‌కు శబ్దం వినిపించి ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా ఆ వ్యక్తి పరుగులు తీశాడు. గ్రామస్తులు వెంబడించి పట్టుకున్నారు. పొంతన లేని సమాధానాలు చెబుతుండటంతో ఆ వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. కన్నాపూర్‌లో బంధువులున్నారని చెప్పడంతో పోలీసుల వివరాలు తెలుసునేందుకు పోలీసులు పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లారు.

వ్యక్తి ఆత్మహత్య



రాజు(ఫైల్)

సైదాపూర్: మండలంలోని రాయికల్ గామానికి చెందిన కొలకాని రాజు(32) ఉరేసుకొని మృతి చెందాడు. ఎస్ఐ ఆరోగ్యం తెలిపిన వివరాలు... వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న రాజు మద్యానికి బానిసయ్యాడు. దీంతో అనారోగ్యానికి గురయ్యాడు. శుక్రవారం కడుపు నొప్పి భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం అందిన సమాచారం మేరకు.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	00	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	00	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	00	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	00	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	00	560
నందీశ్వర సూట్స్	00	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	00	448
పార్వతీపురం స్పెషల్	02	672
పార్వతీపురం సాధారణ	01	336

– వేములవాడ

లోకల్ వాయిస్

మరమ్మతులు చేయాలి



రామడుగు: దేశరాజ్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ పనులు చేస్తుండగా ఇంటి ముందున్న మురుగునీటి పైపులైన్ ధ్వంసమైంది. కాగా మరమ్మతులు చేయాలని నెలరోజుల నుంచి సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. పైపులైన్ ధ్వంసం కావడంతో ఇంటి నుంచి మురుగునీరు వెళ్లలేని పరిస్థితి. ఇప్పటికైనా స్పందించాలి, పైపులైన్‌కు మరమ్మతులు చేయాలి.

– సామల్ల సంపత్, దేశరాజ్‌పల్లి, రామడుగు

ట్రిపుల్ ఐటీకి ఎంపిక



మణిచరణ్

చొప్పదండి: చొప్పదండి పట్టణానికి చెందిన మణిచరణ్ ప్రతిష్ఠాత్మక బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించిన మణిచరణ్ స్పోర్ట్స్ కోటాలో ఎంపిక కావడంతో పద్మశాలీ సంఘం నాయకులు శనివారం అభినందించారు.

కిట్స్‌లో ఎన్‌సీసీ శిక్షణ శిబిరం



మాట్లాడుతున్న ఆఫీసర్ డానియల్ లైటిజమ్

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఎన్‌సీసీ శిక్షణ శిబిరం ప్రారంభమైంది. 9వ బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ డానియల్ లైటిజమ్ మాట్లాడుతూ..పది రోజుల శిబిరంలో వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నామని, శిబిరానికి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల నుంచి సుమారు ఐదువందల మంది క్యాడెట్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ రవీంద్రబాబు ఉన్నారు.